శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

జిల్లాలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి

నెల్లూరురూరల్, సెప్టెంబరు2 ప్రభాతవార్త దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమాలను శుక్రవారం శ్రీపొట్టి శ్రీరాము లు నెల్లూరు జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని వైయస్సార్సీపి జిల్లా కార్యాలయంలో వైయస్ విగ్రహానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, రాజ్యసభసభ్యులు, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం ఆరుణమ్మ, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సౌజన్యంతో అంధుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఉభయ రాష్ట్రాలకు వైయస్సార్ చేసిన సేవలను ఈసందర్భంగా వక్తలు కొనియాడారు. ఈకార్యక్రమంలో మేయర్ పోట్లూరు స్రవంతి, వివిధ కార్పోరేషన్‌ల చైర్మెన్లు మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, పొట్టేళ్ళ శిరీష, షేక్ సైదాని, రాష్ట్ర కార్యదర్శులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, చిల్లకూరు సుధీర్‌రెడ్డి, డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నగర పార్టీ ఆధ్వర్యంలో: నగర వైకాపా ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్లో ఉన్న వైయస్ విగ్రహానికి నగర వైకాపా ఆధ్వర్యంలో శుక్రవారం 13వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు రాష్ట్ర ప్రజలకు వైయస్ చేసిన సంక్షేమాన్ని వివరించారు. జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ ఖలీల్ అహ్మద్ తదితర కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరురూరల్‌లో: రూరల్ పరిధిలోని నగర కరెంటు ఆఫీస్ సెంటర్లో ఉన్న వైయస్ విగ్రహానికి రూరల్ వైకాపా ఆధ్వర్యంలో శుక్రవారం 13వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, రాజ్యసభసభ్యులు, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మొయిళ్ళగౌరీ సురేష్‌రెడ్డి, కార్పోరేటర్లు దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, చజర్ల మహేష్‌బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ పార్క్ పరిశీలించిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభా తవార్త: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ పార్కును కమిషనర్ హరిత అధికారులతో కలిసి శుక్రవారం పరి శీలించారు. పార్కులో ఇటీవల కూలిపోయిన ప్రహరీ గోడను వేగవంతంగా నిర్మిం చాలని ఆదేశించారు. పార్కులోని క్యాంటీ న్,స్విమ్మింగ్‌పూల్,మ్యూజికల్ ఫౌంటెన్, యోగా కేంద్రం పరిశీలించి వివిధ సూచ నలు జారీ చేశారు. అనంతరం స్థానిక బోడిగాడి తోటలోని డంపింగ్ యార్డ్ నిర్వహణ, విద్యుత్ దహనవాటిక నిర్మాణాన్ని కమిషనర్ పరిశీలించారు. స్థానిక ఆదిత్యనగర్‌లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, కంపోస్టు ప్లాంట్‌లను కమిషనర్ పరిశీలించి అధి కారులకు వివిధ సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు సంప త్‌కుమార్, సంజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సభాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్‌పి

సంగం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త సంగం –కొరిమెర్ల రహదారి సమీపంలో సిఎం సభా స్థలాన్ని జిల్లా ఎస్‌పి విజయరావు సందర్శించారు. పనులను పరిశీలించారు. సభస్థలి మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గురుకుల పాఠశాల ఎదురుగా ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 6న జరిగే సిఎం పర్యటనకు గట్టి భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం–కడప జాతీయ రహదారిపై భారీవాహనాలు డైవర్షన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. వివిపి వాహనాలు అన్నీ ఈ రహదారిపైనే రావాల్సి ఉండడంతో అవసరమైతే చిన్న వాహనాలు కూడా దారి మళ్లించే అవకాశాలు చూస్తున్నామని వివరించారు.బ్యారేజి వద్ద,సభాస్థలి వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, ఎమ్మెల్సే తలసిరి రఘురాం,ఆర్‌డిఒ కరుణకుమారి,ఎఎస్‌పిలు, విద్యుత్‌శాఖ ఎస్ఇ ఈ విజయకుమార్‌రెడ్డి, డిఎస్‌పిలు,సిఐలు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తిత్వం రాజశేఖర్‌రెడ్డికే సొంతం

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మేయర్ స్రవంతి జయవర్ధన్, డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శుక్రవారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేయర్, డిప్యూటి మేయర్‌లు పాల్గొని మాట్లాడుతూ మహోన్నత వ్యక్తిత్వం ఒక వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే సొంతమని, పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన పథకాలు ఎంతగానో దోహదపడ్డాయని కొనియాడారు. రాజశేఖర్‌రెడ్డి మరణించిన రోజు తెలుగు ప్రజలందరినీ చీకటి దినంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం, అంబులెన్స్ వ్యవస్థలతో ఎన్నో కుటుంబాలలో ఉచిత వైద్య సదుపాయం కల్పించి ఎందరికో ప్రాణదానం చేసిన ఘనత వైఎస్ఆర్‌కే చెల్లుతుందని మేయర్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతుంటే ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతం వచ్చేలా చర్యలు తీసుకొని నెల్లూరు కార్పొరేషన్‌కు ఆయన పేరు పెట్టుకునే స్థాయిని వైఎస్ఆర్ సాధించారని మేయర్ ప్రశంసించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు మొబీనా, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈకేవైసీకై జేడీ కార్యాలయంలో ప్రత్యేకసెల్



నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎంకిసాన్ పథకం వర్తించేందుకు అవసరమైన ఈకేవైసీకి సంబందించి నెల్లూరులోని వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ కార్యాలయంలో ప్రత్యేకసెల్ ఏర్పాటుచేశారు. వ్యవసాయ యాంత్రీకరణ ఏడి గుమ్మడి అనిత నేతృత్వంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకసెల్ ద్వారా వెనువెంటనే ఈకేవైసీ చేయిస్తుండడం గమనార్హం. ఈకేవైసీ చేయించేందుకై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సెల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో సూచించిన జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ సుధాకర్‌రాజు మొదటిరోజైన శుక్రవారం 35 మంది రైతులు ప్రత్యేకసెల్‌కు ఫోన్ చేసి నేరుగా ఈకేవైసీ చేయించుకున్నారన్నారు. పిఎంకిసాన్ పథకం ద్వారా ఇప్పటివరకు 11 సార్లు ఒక్కో రైతుకు రూ. రెండు వేలరూపాయల చొప్పున ఆర్థికసాయం అందజేయడం జరిగిందన్న ఆయన 12వ సారి ఆ మేరకు ఆర్థికసాయం అందాలంటే ఈకేవైసీ చేయించుకోవడం తప్పనిసరన్నారు. ఈకేవైసీ చేయించుకొనేందుకు..ఈకేవైసీకి సంబంధించిన సందేహాల నివృత్తికి గుమ్మడి అనిత (8331057177) సహాయ వ్యవసాయ సంచాలకులని సంప్రతించాలని జేడీ ఆ ప్రకటనలో సూచించారు.

పిఎం కిసాన్ సమ్మాన్‌నిధికి ఈకెవైసి తప్పనిసరి

పొదలకూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పొందుటకు రైతులు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని పిఎం కిసాన్ ఇకెవైసి పెండింగ్ కాతాల జాబితా సంబందిత రైతు భరోసా కేంద్రాల వద్ద పొందుపరచి ఉందని మండల వ్యవసాయాధికారి తెలిపారు.రైతులు రైతు భరోసా కేంద్రాన్ని తక్షణమే సంప్రదించి ఇందుకు సంబందించిన ఆధార్‌కార్డు, పోన్‌నెంబర్ వంటి సమాచారాలతో ఇఎఎ,ఇహెచ్ఎ,ఎంపిఇఒలను కలిసి ఇకెవైసి చేయించుకోవాలని ఆయన సూచించారు. అలా కాని పక్షంలో రైతులు పోన్ ఆదార్‌కార్డులతో మీ సేవా కేంద్రాన్ని కామన్ సెంటర్ సర్వీస్ నందుకాని ఇకెవైసి చేయించుకోవాలని తెలిపారు.ఇందుకు సెప్టెంబర్ 7 వ తేది చివరి తేదిగా ఆయన ప్రకటించారు.ఈ పథకం ద్వారా సంవత్సరానికి 3 విడతలలో 6 వేలు రైతుల ఖాతాకు సమౌతుందని తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

చేజర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని పలు గ్రామాలలో వినాయక నిమజ్జనం శుక్రవారం ఘనంగా జరిగింది. మండలంలోని కొన్ని గ్రామాలలో గురువారం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయగా.. మరి కొన్ని గ్రామాలలో శుక్రవారం గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడం గమనార్హం. మండలంలోని బొగ్గులవారికండ్రికలో వినాయక నిమజ్జనం పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచినవారికి బహుమతులు అందజేశారు. వినాయక నిమజ్జనం పురస్క రించుకొని పలు గ్రామాలలో అన్నదా నాలు ..సాంస్కృతిక సాంస్కృతిక కార్యక్రమాలు..ఉట్టి మహోత్సవాలు బాణాసంచాల పేలుళ్ళ మధ్య ఘనంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చొల్లుకుంటూ గణనాధులను నిమజ్జనం చేశారు.

సిటీ ఎమ్మెల్యేచే నెల్లూరు బ్యారేజ్ పరిశీలన

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ శుక్రవారం నెల్లూరు బ్యారేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. నెల్లూరు బ్యారేజ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈనెల 6న ప్రారంభించనున్న నేపథ్యంలో బ్యారేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌యాదవ్ మీడియాతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన నెల్లూరు బ్యారేజ్ నిర్మాణపనులను ఆయన తనయుడైన వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తుండడం శుభపరిణామమన్నారు. బ్యారేజ్ నిర్మాణం దాదాపుగా పూర్తయిందన్న ఆయన చిన్న చిన్న పనులు వేగవంతంగా పూర్తిచేసి ముఖ్యమంత్రితో ప్రారంభించేందుకు సమాయత్తమవుతున్నామన్నారు.

ప్రతి కుటుంబానికి ఐదు లక్షల మేర లబ్ది

వెంకటాచలంసెప్టెంబర్ 2 ప్రభాతవార్త ప్రతి కుటుంబానికి ఐదు లక్షల మేర లబ్ది చేకురిందని జగన్న ప్రదేశపెట్టి పదకాలు ప్రతి ఇంటి గపడకు వెళ్లాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.మండల పరిదిలోని కసుమూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రములో మంత్రి కాకాణి పాల్గొన్నారు.అనంతరం మంత్రి మాట్లడుతూ మహనేత రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఊరువాడ అందరు వర్ధంతిని ఘనంగా నిర్వహించమన్నారు.ప్రతి ఇంటికి వెళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎంత మేరా ప్రజలకు లబ్ది చేకూరిందని విషయాన్ని ప్రజలకు వివరిస్తూన్నామన్నారు.ప్రజలు సంక్షేమా పదకాలు లబ్ది చేకూరయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.జగన్న తోడు,చేయాత,విబిసి నేస్తం,అనేక రకాలు పదకాలు ఎవ్వరు చేయని విదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందజేయటం జరిగిందన్నారు.అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు పంపిణి చేసి పూర్తి స్థాయిలో ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు.అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి పని చేస్తామన్నారు.సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోని వస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.మహిళలు మంగళ హారతితో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రములో ఎంపిడివో సుస్మిత సర్పంచ్ శివకూమర్ జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకటశేషయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించాం

కోవూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ఇటీవల కోవూరు నియోజకవర్గ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు,ఆయాల పోస్టులకు పారదర్శంగా ఇంటర్వ్యూలు నిర్వహించామని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు.కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం కోవూరు ,బుచ్చి,ఇందుకూరుపేట మండలాలలకు సంబందించి ఎంపికైన అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలకు నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ అంగన్‌వాడీ పోస్టులకు సంబంధించి రాజకీయ వత్తిళ్లు వచ్చినా పారదర్శకంగా నిర్వహించామని ఎక్కడ అవినీతి తావు లేకుండా ఈ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించామని అన్నారు. ఈపోస్టుకు సంబంధించి ఒక నాయకుడు మూడు లక్షల రూపాయాలు తీసుకున్నాడని ఈ విషయం తెలిసిన వెంటనే అతనిని మందలించి పార్టీ నుండే పంపి వేయడం జరిగిందని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు కూడా ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా ఈ పోస్టులకు సంబంధించి డబ్బులు ఇచ్చినట్లు తమ దృష్టికి తీసుకొని వస్తే అటువంటి వారిని పార్టీ నుండి పంపేందుకు కూడా వెనుకాడేదిలేదని అన్నారు.ఈ సంద్భంగా ఎంపికైన వారికి దృవీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ నిరంజన్ బాబురెడ్డి,డిసిఎంఎస్ చైర్మన్ వీరిచలపతిరావు,ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, ఎంపిపి పార్వతీ, వైఎస్ ఎంపిపి నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి,తహసిల్దారు ఎం పద్మజ, ఎంపిడిఒ శ్రీహరి,ఇన్‌చార్జి సిడిపిఒ సౌజన్య, నేతలు విజయసేనారెడ్డి,చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శి సుధాకర్‌లు ఉన్నారు.

వాడవాడలా ఘనంగా వైఎస్ వర్ధంతి

వలేటివారిపాలెం సెప్టెంబరు 2, ప్రభాతవార్తమహానేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం ఆయన 13వ వర్ధంతి సందర్భంగా వలేటివారిపాలెం, చుండి, అయ్యవారిపల్లె, ఉప్పలపాడు,శాఖవరం, బడేవారిపాలెం తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల వైసీపీ నేతల ఆధ్వర్యంలో ఆయనకు వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఇందులో బా గంగా వలేటివారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతితోపాటు వైసీపీ సీనియర్ నేతలు పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, అనుమోలు లక్ష్మీనరసింహస్వామి, గురిజాల కిష్టయ్య, కట్టా హనుమంతరావు,గుత్తా గోపి, బండివారిపాలెం రాధాకృష్ణ, పొట్టేళ్ల అంజయ్య, నలగట్ల బ్రహ్మయ్య, సంజీవరెడ్డి,కుంబాల క్రాంతికుమార్ ఇరపని సతీష్, బాపతు మాలకొండారెడ్డి, పెయ్యల మల్లిఖార్జున,అమ్మపాలెం ఓబులుకొండయ్య, శ్రీను వట్టికాళ్ల మాధవ, రోళ్లపాడు వేణుగోపాలరెడ్డి,శివరామిరెడ్డి, అంకభూపాలపురం నుంచి మర్రి అంజయ్య,సుధాకర్,ఎల్లయిసీ మాల్యాద్రి,ఇంటూరి దేగా బుజ్జి,పోలినేనిపాలెం వెంకటస్వామి,కూనిపాలెం నుంచి వెంకటేశ్వర్లు, మల్లయ్య, ఉప్పలపాడు నుంచి వింజం వెంకటేశ్వర్లు పోకూరు నుంచి చెన్నయ్య, అత్తంటివారిపాలెం నుంచి నరసయ్య,గోవిండ్, కోటయ్యతోపాటు పరిసర గ్రామాల నుంచి కార్యకర్తలు బారీగా హాజరై వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పీటీసీ భారతి, ఎంపీటీసీ రవీంద్ర,సీనియర్ నేత కాకు వెంకటస్వామి,ఇరపని అంజయ్య చంద్రమౌళి, శివారామిరెడ్డి, దేగా బుజ్జి, శివకుమార్‌రెడ్డి,కూచిపూడి విజయకుమార్‌తోపాటు పలువురు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవాకార్యక్రమాలను గురించి వివరించారు.తండ్రికి తనుయుడుగా అభివర్ణించారు.హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అందువలనే ప్రతి గడపను ధైర్యంగా సందర్శించి ఓటు అడిగే హక్కు ఉందని అంజయ్యతోపాటు పలువురు అన్నారు.

శాఖవరంలో భూసర్వే ప్రారంభం

వలేటివారిపాలెం ఆగస్టు సెప్టెంబరు 2 ప్రభాతవార్త, మండలంలోని శాఖవరం గ్రామంలో శుక్రవారం రెండోవిడతగా జగనన్నశాశ్వత భూహక్కు,భూరక్ష పథకం మరియు స్వామిత్వలోభాగంగా భూసర్వేకు శ్రీకారం చుట్టారు.డ్రోన్ కెమెరాల ద్వారా అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి భూముల సర్వేచేయడం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సర్పంచ్ ప్రతినిధి మాధవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ఆర్.ఐ నరసయ్య,డివిజనల్ సర్వేయర్ ముసలయ్య, మండల సర్వేయర్ శ్రీలక్ష్మి, ఈవోఆర్డీ సుమంత్,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కావలిలో ఘనంగా జరిగిన రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

కావలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలిలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమల సుకుమార్‌రెడ్డి నాయకత్వంలో కావలి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై వున్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం, రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నెమాల సుకుమార్‌రెడ్డితో పాటు వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ,అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, నల్లూరు రమేష్, బొగ్గవరపు సత్య, జనిగర్ల మహేంద్ర యాదవ్, షాహుల్ హమీద్, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, కలికి శ్రీహరిరెడ్డి, కుందుర్తి సోదరులు, జంపాని రాఘవులు, నాయుడు రాంప్రసాద్, తదితర నేతలు పాల్గొని రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి స్వర్ణయుగ పాలన, గొప్పతనాన్ని కొనియాడారు. తండ్రి బాటలో తనయుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పయనిస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్నారని కొనియాడారు. మహనీయుడు రాజశేఖర్‌రెడ్డిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.

నిమర్జనానికి భారీగా తరలివెళ్లిన గణనాధులు

కావలి రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త వినాయక చవితి సందర్భంగా మూడు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాధులు శుక్రవారం గణనాధులు భారీగా నిమర్జనానికి తరలివెళ్లాయి. కావలి పట్టణం, రూరల్ మండలాల నుంచి ఎక్కువ సంఖ్యలో గణనాధులు నిమర్జనానికి బయలుదేరాయి. బాణాసంచా శబ్దాలతో, మేళతాళాలతో ఊరేగింపుగా బయలుదేరి తీర ప్రాంతాలైన చెన్నాయపాళెం, కొత్తసత్రం, తుమ్మలపెంట సముద్రంలో నిమర్జనం చేశారు. అక్కడ కావలి రూరల్ పోలీసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నిమర్జనానికి భారీగా భక్తులు తరలివచ్చారు.

ఘనంగా జనసేనుని జన్మదిన వేడుకలు

కలువాయి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త జనసేనపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సినిమాహీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలనుశుక్రవారం కలువాయిలో అపార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లుపాల్గొని బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కేకు కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అదే విధంగా జనసేన పార్టీ రాబోవు రోజులలో ప్రజల మనన్నలు పొంది రాష్ట్రంలోవిప్లవత్మకమైన మార్పులు తీసుకొని రానున్నట్లు నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు మనోహార్,నరేష్,రాజేష్ అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

విడవలూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13 వ వర్ధంతి వేడుకలు విడవలూరు సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఆమహానీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు ఆయన సేవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్‌రెడ్డి,గౌరవాధ్యక్షులు కాటంరెడ్డి నీవన్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి, ఎంపిపి భవానమ్మ, సర్పంచ్,నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్యం చేపట్టండి-పన్నులు వసూలు చేయండి

వలేటివారిపాలెం సెప్టెంబరు 2, ప్రభాతవార్త పంచాయతీల్లో నెలకొన్నఅపరిశుభ్రతను తొలగించి, నూరు శాతం ఇంటిపన్ను వసూలు చేయాలని స్థానిక ఎంపీడీవో పంచాయతీకార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ ఆవరణలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పంచాయతీలలకు విధి నిర్వహణలో దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ సుమంత్‌తోపాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వతభూహక్కు భూసర్వే కార్యక్రమం ప్రారంభం

వలేటివారిపాలెం ఆగస్టు సెప్టెంబరు 1, ప్రభాతవార్త, మండలంలోని పోలినేనిపాలెం, కలవళ్ల గ్రామాల్లో రెండోవిడత జగనన్నశాశ్వత భూహక్కు,భూరక్ష పథకం మరియు స్వామిత్వలోభాగంగా గురవారం భూసర్వేకు శ్రీకారం చుట్టారు.డ్రోన్ కెమెరాల ద్వారా అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి భూముల సర్వేచేయడం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పోలినేనిపాలెం సర్పంచ్ అమరేశ్వరి, ఎంపీటీసీ రవీంద్రలు అన్నా రు.కలవళ్లలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగానిర్వహించాలని రెవిన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సుందరమ్మ,ఎంపీడీవో రఫీక్ అహ్మద్, ఆర్.ఐ నరసయ్య,డివిజనల్ సర్వేయర్ ముసలయ్య, మండల సర్వేయర్ శ్రీలక్ష్మి, ఈవోఆర్డీ సుమంత్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషణ స్థితిపై అవగాహన

నెల్లూరుటౌన్,సెప్టెంబరు 2 ప్రభాతవార్త మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవములు నిర్వహిస్తున్నారు.ఐసిడియస్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో పిల్లల శారీరక,మానసిక,సాంఘిక ఎదుగుదలకు చిన్న వయస్సులోనే పునాది వేసి క్రమంలో తల్లి గర్భము నుంచే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది వేసి నేటి శిశువులకు ఎదిగే,రేపటి పిల్లల ఆరోగ్య వికాసానికి గర్భవ తులు ,బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈసంధర్భంగా పోషణ మాసము యొక్క ప్రాముఖ్యతను వివరించి గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టి.ఉమామహేశ్వరీ,డిటిడబ్ల్యూ పరిమళ,ఎంఇపిఎంఏ నుండి న్యూట్రిషియన్ కౌన్సిలర్ హర్షిత,యునిసెఫ్ కోఆర్డినేటర్ బాలకృష్ణ, నెల్లూరు అర్బన్ సిడిపిఓ అనురాధ,సూపర్‌వైజర్లు సునీలత,ప్రమీ ల,రాజేశ్వరీ,సుజాత,ఎంఎస్‌కులు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,గర్భవతులు,బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

వాడవాడల వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

వింజమూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త వింజమూరు మండలంలోని అన్ని పంచాయితీలలో వైఎస్ఆర్ 13 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వింజమూరు వైసిపి కన్వీనర్ రేవూనూరి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పంచాయితీ బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి ఎంపిపి ఇనగలూరు మోహన్‌రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన,పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి రాజారావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే వన్నెపెంట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పలు పంచాయితీల ఎంపిటిసిలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రవేటు వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి చేశారు.ఈకార్యక్రమాలలో నాయకులు బైపిరెడ్డి విజయ్‌కృష్ణారెడ్డి,గనపం పెద మాలకొండారెడ్డి,ఆర్ రమణారెడ్డి,నీలం సంజీవ్‌రెడ్డి,అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి,పల్లా ప్రసాద్‌రెడ్డి,కొండపల్లి రమేష్‌నాయుడు,ఎల్‌పి రమణారెడ్డి,తిప్పిరెడ్డి పెంచలరెడ్డి,ఎగునో వెంకటకృష్ణా,బైపిరెడ్డి మురళీదర్‌రెడ్డి,ఆర్‌బాస్కర్‌రెడ్డి,శనివరపు రమేష్‌రెడ్డి,బాలకృష్ణారెడ్డి,సురేష్,తదితరనాయకులు పాల్గొన్నారు.

==========

వైఎస్సార్‌కు ఘననివాళి

లింగసముద్రం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా లింగసముద్రంలో అభిమానులు, కార్యకర్తలు వైసీపీ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళ్లులర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నుంచి ర్యాలీగావైఎస్సార్ విగ్రహం వరకు చేరుకుని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తదుపరి స్థానిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యులు పి.తిరుపతిరెడ్డి, పార్టీ మీడియా అధికార ప్రతినిధి వరికూటి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే షఫీ, స్థానిక సర్పంచ్ పులి రాఘవులు, మాజీ ఎంపీపీ పూరిమెట్ల బాలకోటయ్య, నాయకులు చీమల శ్రీనివాసులు, బత్తిన మధు, పెన్నా రమణయ్య, చెన్ను ప్రసాద్, ముత్తినేని వెంకటేశ్వర్లు, పంగా చెన్నపనాయుడు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, మాధవ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వాలంటీర్ల ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

లింగసముద్రం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల ఎంపికకు దరఖాస్తు చేసుకోవా లని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లింగసముద్రం 1వ సచివాలయ పరిధిలో 1(బీసీ), మాలకొండరాయినిపాలెం సచివాలయం పరిధిలో విశ్వనాధపురం గ్రామంలో -1(ఎస్సీ) ఉన్నాయని, 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ, 6వ తేదీ పరిశీలన, 7వ తేదీ వాలంటీర్ల ఎంపిక జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ నియామకం జరుగుతుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో పంటిసెట్ అమర్చే విధానం

ఉలవపాడు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నుండి పంటికి సంబంధించి పూర్తి పంటి సెట్ అమర్చే విధానం అందుబాటులోకి వస్తుంది. ప్రతి సోమ, బుధ, శుక్రవారాలు పంటి డాక్టర్ డాక్టర్ సురేష్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు. 40 నుంచి 60సంవత్సరాల మధ్య వయసులు, దవడ పట్టుత్వం భాగా ఉన్నవారు, పూర్తి పళ్లు లేని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఈ అవకాశం ఉపయోగించుకోవాలనుకునే వారు ఆధార్ కార్డు తీసుకుని ఆసుపత్రికి వచ్చి పంటి డాక్టర్‌ని కలవాలని, ఈ సౌకర్యం పూర్తిగా ఉచితం అని ఇంఛార్జి వైద్యాధికారి డాక్టర్ ఎంవీ సతీష్‌బాబు తెలియజేశారు.

వేడుకగా గణేష్ నిమజ్జనం

చిరస్మరణీయుడు వైఎస్ఆర్

బుచ్చి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: రాష్ట్రచరిత్రలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన విదంగా 108,104, ఆరోగ్యశ్రీ,ఫీజురియంబర్స్ మెంట్ వంటి అద్భుత పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి దివంగతనేత వైఎస్రాజశేఖర్‌రెడ్డి అని నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కొనియాడారు. వైఎస్ఆర్ 13 వ వర్ధంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సోమశిల 78 టిఎంసిలు చేసిన ఘనత దివంగత నేతకే దక్కిందని అన్నారు. అలాగే సంగం బ్యారేజి నిర్మాణం,నెల్లూరు బ్యారేజి నిర్మాణం శంకుస్థాపన చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందని కొనియాడారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తు అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెడుతు ఆదర్శముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటున్నారని అన్నారు. అనంతరం వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,నగర అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతు సంక్షేమం ,అభివృద్ధి అనే పథకాలకు నిర్వచనం చెప్పిన గొప్ప నాయకుడు వైఎస్ఆర్ అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. వైఎస్ఆర్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, మేనకూరు సీతారామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెరో ్ల సతీష్‌రెడ్డి , మోర్ల మురళీ,మైనారీ ్టనాయకులు షేక్ అల్లాబక్షు, కౌన్సిలర్లు బెళ్లం మల్లారెడ్డి, షేక్ షకిలాబేగం,రాచూరు సత్యనారాయణ,కె యానాదిరెడ్డి,కంఠా అనంతమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్ ,కో ఆప్షన్ మెంబర్ చిన్నాల్బాక్షు, కో ఆప్షన్ మెంబర్ బిట్రగుంట నాగలక్ష్మీ,బట్టా ప్రవళ్లిక, మాల్యాద్రియాదవ్, మోహన్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో వైఎస్‌కు ఘన నివాళులు

బిట్రగుంట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బోగోలులో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల వైసిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడంతో పాటు బోగోలు సెంటర్‌లోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్ర హానికి కూడా పలువురు నేతలు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఆయన అడుగుజాడల్లోనే ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొద్దికాలంలోనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాజన్న కలలు నిజం చేశారన్నారు. వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, పలువురు ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, పార్టీ నేతలు టి.పెంచలయ్య, మేకల శ్రీనివాసులు,గండూరు శ్రీనివాసులు, పెండ్లి వెంకటేశ్వర్లు, ఎస్.కె.షమీవుల్లా, ఎ.కె.సుందర్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగం

సంగం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: ఆరోగ్యశ్రీ,108 ,104, ఫీజు రియంర్స్ సృష్టికర్త దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసిపినాయకులు గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి కొనియాడారు. సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో దివంగతనేత 13 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలించిన కాలం స్వర్ణయుగమని కొనియాడారు. ఆయన బాటలో ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తు ప్రజల ఆదరణ పొందుతున్న నాయ కుడుగా పేరు తెచ్చుకుంటున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా దివంగతనేత విగ్రహానికి గజమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామంలోనినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య,వైద్య రంగానికి వైయస్ఆర్ సేవలు మరవలేము

వెంకటాచలం సెప్టంబర్ 2 ప్రభాతవార్త: స్వర్గీ వైయస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి పని చేసిన సమయంలో విద్యా రంగానికి ఫీజురియంబర్స్మెంట్ పదకం,108,ఆరోగ్యశ్రీ వంటి పదకాలుకు శ్రీకారం చుట్టి పేద ప్రజలు గుండెలల్లో స్థిర స్థాయిగా నిలిచారని జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య తెలిపారు. వైయస్ఆర్ 13వ వర్ధంతి సందర్భంగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లుంచారు. అనంతరం అయన మాట్లడుతూ పేద ప్రజల అభివృద్ధి రాజశేఖర్‌రెడ్డి తీసురోని వచ్చి పదకాలు ఎంతోగానో ఉపయోగ పడ్డాయన్నారు. అయన ప్రవేశపెట్టిన పదకాలు తనయడు జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. అనంతరం వెంకటాచలంలో మానసిక వికలాంగులు కేంద్రములో మానసిక వికలాంగుల పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేసి పండ్లు అందజేశారు. ఈకార్యక్రమములో మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఈఒగా పార్దసారది బాధ్యతలు స్వీకరణ

వెంకటాచలం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: వెంకటాచలం మండల విద్యాశాఖదికారిగా వి.పార్దసారది శుక్రవారం ఎంవివో కార్యలయంలో బాద్యతలు స్వీకరించారు. వెంకటాచలంలో రెండు ఏళ్లుగాఇన్‌చార్జి ఎంవివోగా మదుసూ దన్‌రావు బాద్యతలు స్వీకరించారు. పార్దసారవి నెల్లూరు బాలికల పాఠశాలల్లో ప్రదాన్యోప్యాదాయలుగా పనిచేస్తున్న ఎంవివోగా వెంకటాచలం నియమించారు. దీంతో వింవివోగా బాద్యతలు స్వీకరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు మైరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. పలువురు ఉపాద్యాయలు ఎంవివోగా స్వాగతం పలికారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

సైదాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని రామసాగరం గ్రామ సర్పంచు ముత్తుకూరు వెంకటరత్నమ్మ తెలిపారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా రామసాగరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయంలో అర్హులైన లబ్దిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారికి అందేలా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివలక్ష్మి, వెల్‌ఫేర్ అసిస్టెంట్ కార్తీక్‌రాజు, డిజిటల్ అసిస్టెంట్ నాగమణి, వైసిపి నాయకులు కురుగొండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

బిట్రగుంట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బోగోలులో శుక్రవారం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. భవిష్యత్‌లో పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.కె.నూరుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్. వెంకట సుబ్బయ్య, జె.వెంకటేశ్వర్లు, వై.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

అల్లూరు,సెప్టెంబరు 2 ప్రభాతవార్త: అల్లూరు మండల పరిధిలోని ఊరువాడా ప్రతి గ్రామంలో శుక్రవారం వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అల్లూరు పాత బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి మండల ప్రధాన కార్యదర్శి సామంతుల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పూల మాలవేసి వైసిపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి దర్శి గుంట శశిరేఖవైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేయగా వైసిపి సీనియర్ నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలంసాయికుమార్ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మేడా కృష్ణారెడ్డి, శేషారెడ్డి, కరేటి దైవాదీనం, గోళ్ళ రాజేష్, మునిరాజా, జాంబి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అల్లూరులో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

అల్లూరు,సెప్టెంబరు 2 ప్రభాతవార్త: అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరు బస్టాండ్ సెంటర్‌లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను శుక్రవారం కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా కేక్ కట్ చేసి జనసైనికులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ అల్లూరు మండల అధ్యక్షుడు కార్తీక్‌శర్మ ఆధ్వర్యంలో పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన నాయకులు కత్తుల విజయ్‌కుమార్, నాని, చేవూరు సుబ్రమణ్యం, పి.పవన్, శ్రీకాంత్‌కుమార్, సాయి, శివ, నాగేంద్ర, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి మండలంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి

కలిగిరి, శప్టెంబర్2, ప్రభాతవార్త: దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమాలు కలిగిరి మండలంలో వైసిపి శ్రేణులు పెద్దఎత్తున నిర్వహించారు. వైసిపి పెద్దల ఆదేశాల ప్రకారం కలిగిరి మండలంలోని అన్ని పంచాయితీలు, అన్ని గ్రామాల్లో వైయస్ వర్ధంతి వేడుకలు శుక్రవారం జరుపుకున్నారు. ఈసందర్భంగా పలు సామాజికి సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కలిగిరిలో జడ్పీటీసి సబ్యులు పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆద్వర్యంలో వైయస్ విగ్రభానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రెంట్ వారియర్స్‌కి బట్టలు పంపిణీకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పాలూరి మాల్యాద్రిరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రథకాలు ఈనాడు దేశనలుమూలలా అమలు జరుగుతున్నా యన్నా ఆ మహానేత కడుపున పుట్టిన వైయస్ జగన్మోహర్‌రెడ్డి ప్రజల అవసరాలు తీరుస్తూ ప్రజలమన్ననలు పొందుతున్నారన్నారు. ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రడ్డి ఆద్వర్యంలో నియోజకవర్గం అబివృద్ధి పదంలో ముందుకు పోతుందన్నారు. 14వమైలు సెంటర్లో కలిగిరి మండలాద్యక్షురాలు మెట్టుకూరు శిరీషారెడ్డి ఆద్వర్యంలో వైయస్ విగ్రభానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరంపేదలకు పండ్లు, పాలు అందజేశారు. అనంతరం శిరీషారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాని గుండెల్లో వైయస్ చిరస్తాయిగా నిలిచి పోతాడని వైయస్ కుటుభం ప్రజలకోసమే పనిచేస్తుందని కొని యాడారు. మన ముఖ్యమంత్రి తండ్రికి తగ్గతనయుడుగా పేరుతెచుకుంటూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్తానం సంపాదిం చుకున్నారన్నారు. ఉదయగిరి శాసన సబ్యులు శేఖర్‌రెడ్డి ప్రజారంజకపాలన సాగిస్తున్నారన్నారు. య ఈకార్యక్రమంలోవైసిపి నాయకులుమొల్లినేని వెంకట సత్యం, వెంకట సుబ్బయ్య, మూలి రాఘవరెడ్డి,సుద్దల మోహన్, బండారు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఫాస్టర్ల గౌరవ వేతనానికి పేర్లు నమోదు చేసుకోండి

నెల్లూరుటౌన్,సెప్టెంబరు 2 ప్రభాతవార్త ఫార్టర్ల ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రతినెల ఇవ్వనున్న గౌరవవేతనానికి వార్డు సచివాలయాలలో ఈ-బిసి నేస్తం పోర్టర్లలో వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి ఎస్.కనకదుర్గా భవాని పిలుపు నిచ్చారు. క్రిస్టియన్ మైనార్టీ ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబరు 1వ తేది నుంచి రెండో విడతలో భాగంగా వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఆన్లైన్ నమోదుకు చర్చి సొసైటీ,ట్రస్ట్ చట్టం క్రింద నమోదు చేసి ఉండాలన్నారు. చర్చి భూమి చర్చి పేరుతో నమోదు అయి ఉండాలని తెలిపారు. చర్చి స్థలం రిజిస్ట్రేషన్ కలిగి చర్చికి ఎటువంటి ఆదాయం ఉండకూ డద న్నారు. చర్చి పేరుతో బ్యాంక్ అకౌంట్,పాస్‌బుక్,అద్దె భవనంలో ఉన్న చర్చిలైతే లాయర్ నోటరీ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎదైనా సందేహాలు ఉంటే జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. వివరాలకు 9441443126,9676506916 సంప్రదించాలని కోరారు.

యంగ్ అచీవర్ ఎక్సలెంట్ అవార్డు స్వీకరించనున్న పినాకిని రాజు

నెల్లూరుటౌన్,సెప్టెంబరు 2 ప్రభాతవార్త ఇంటర్నేషనల్ అచీవర్స్ కౌన్సిల్ ఆద్వర్యంలో తమిళనాడు రాష్ట్రం హోసూరులోని క్లరిష్ట హోటల్ నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాకు చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,యువ కవి కె.మురళీమోహన్‌రాజు యంగ్ అచీవర్ అవార్డు స్వీకరించనున్నారు. ఈమేరు రాజుకు అవార్డు స్వీరకరించమని నిర్వాహకులు రెండురోజుల క్రితం సమాచారం అందించారు. గత 15సంవత్సరాలు నుండి సమాజ సేవా కార్యక్రమాలతోపాటు,ఎన్నో పత్రికలలో రచనలు చేశారు. అంతే కాకుండా 5సార్లు రక్తదానం చేసి,ఎంతో మందిని రక్తదానం చేయించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో ఎన్నో సాహిత్య,సంస్కృతిక,సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు యంగ్ అచీవర్ ఎక్సలెంట్ అవార్డు లభించిందని మురళీమోహన్‌రాజు తెలియజేశారు.

జనసేన పార్టీ బలోపేతం చేయాలి

కావలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త కావలి పట్టణం రెడ్‌క్రాస్ రక్తనిధి ఆవరణలో శుక్రవారం జనసేన పార్టీ, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ సంయుక్త ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, జనసేన రూరల్ మండల అధ్యక్షుడు వెంకయ్య, కోఆర్డినేటర్ రుషి, నయీం, అజీమ్, అమృత్, జనసైనికులు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నాయకులు పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలన్నారు. పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అభిమానులందరూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. జనసేన పార్టీ, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికలలో పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు.

శ్రీరామ్ నగర్‌లో అన్నదానం

బుచ్చి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ పరిదిలోని శ్రీరామ్‌నగర్ సెంటర్‌లోని గణేష్ విగ్రహం వద్దపెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 35 సంవత్సరాల నుండి అత్యంత భక్తి శ్రద్దలతో క్రమశిక్షణతో నిర్వరామముగా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శ్రీరామ్‌నగర్ గణేష్ విగ్రహం వద్ద శ్రీరామ్‌నగర్‌గణేష్ ఉత్సవ కమిటి దాతలు సహాయంతో 1000 మందికి అన్న ప్రసాద్ వితరణ నిర్వహించారు బిజెపి నాయకులు రామిశెట్టి మోహన్,కాసా శ్రీనివాసులు,కమీటి సభ్యులు పాల్గొన్నారు.

మనుబోలులో వైయస్‌కు ఘననివాళి

మనుబోలు, సెప్టెంబరు2 ప్రభాతవార్త: మనుబోలులో కోదండరామపురం వైయస్ విగ్రహం వద్ద 13వ వర్ధంతిని వైకాపా నాయకులు ఘన నివాళి అర్పించారు. వైయస్సార్ విగ్ర హానికి గజమాలతో అలంకరించారు. ఎంపిపి గుండాల వజ్రమ్మ, మండలపార్టీ కన్వీనర్ హరగోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ డైరెక్టర్ దాసరి భాస్కరగౌడ్ తదితరులు దివంగత ముఖ్యమంత్రి చేసిన సేవలను కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలను మర్చిపోలేమని గుర్తుచేశారు. వైకాపా సీనియర్ నాయకులు, చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిపి పట్టాభిరామిరెడ్డి, మాజీ సొసైటి అధ్యక్షులు ముంగర విజయభాస్కరరెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, చల్లా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

నాకు సంక్రమించిన ఆస్తి యొక్క ఒరిజినల్ పత్రములు అసలుగా 09-12-1963 దినమున సాదా చిన్నమ్మ కొనుగోలు చేసిన విక్రయ పత్రము 08-01-1996 దినమున సాదా రమణమ్మ కొనుగోలు చేసిన విక్రయ పత్రము సాదా చిన్నమ్మ వ్రాసిన వీలు నామ తేది20-02-1974 మరియు సాదారమణమ్మ వ్రాసిన టువంటి రిజిష్టర్ వీలునామా 17-02-2012 ఒరిజినల్ పత్రములు జెరాక్స్ తీసుకొనుటకు పెద్దచెరుకూరు దగ్గర పోవుచుండగా మొత్తము కవరులో ఉంచిన పత్రములు జారి క్రింద పడిపోయినట్లు పెద్దచెరుకూరు దగ్గర చూసుకోగా తెలిసినది. కావున ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపరిచినచో తగిన పారితోషకము ఇవ్వబడును.

ఇట్లు : సాదా మునెమ్మ, సెల్: 63022 30326

ఆంధ్రప్రజల్లో వైయస్సార్ మరణంలేని నేత

కందుకూరు టౌన్,సెప్టెంబర్2,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి మరణం లేని నేతగా ప్రఖ్యాతి గాంచారని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి కొనియాడారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన పట్టణంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. మండలంలోని మోపాడులో కూడా ఈ వర్ధంతి వేడుకలకు హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేరు తెచ్చుకున్నారని వివరించారు. ప్రధానంగా వైద్య విధానంలో మార్పులు తెచ్చారని చెప్పారు. ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ ,108వాహనాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచిత భోదన సౌకర్యం కల్పించిన ఘనత వైయస్సార్‌కే దక్కిందన్నారు. మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు తీసుకుని వెళ్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు వైసీపినేతలు వైయస్సార్‌కు ఘన నివాళ్లు అర్పించారు.

రైతులు ఈ-పంట నమోదు తప్పనిసరి చేసుకోవాలి

సైదాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: మండలంలోని రైతులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని తురిమెర్ల గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లా డుతూ ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే పిఎం కిసాన్, ఈ-కేవైసి కి సంబంధించి 7వ తేది వరకు గడవు పెంచడం జరిగిందన్నారు. ఎరువుల కొరత లేకుండా రైతు భరోసా కేంద్రాల్లో రైతుల కొరకు ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని, కావలసిన వారు స్థానిక రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి చైతన్య, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్, రైతులు ఉన్నారు.

నాడు - నేడు పనులపై సమీక్ష సమావేశం

సైదాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో నాడు - నేడు పథకం ద్వారా జరుగుతున్న పనులపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో తహసీల్దారు పి. కృష్ణ, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, ఎంఈవో దయాకర్‌రావు, ఐటీడీఏ ఏఈఈ మృణాళిని శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నాడు - నేడు పథకం కింద సైదాపురం మండలంలో 22 పాఠశాలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై చర్చించి పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

సైదాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సైదాపురం మండలంలో జనసేన నాయకులు, అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సైదాపురం, రామసాగరం గ్రామాల్లో జనసేన మండల ఉపాధ్యక్షులు మగ్గం నవీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వినాయకుని విగ్రహం వద్ద పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు ప్రసన్నకుమార్, కనుపూరు సునీల్, అభిమానులు పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంత వరకు మాదిగ హక్కుల కోసం పోరాడుతా

నెల్లూరుటౌన్,సెప్టెంబరు 02 ప్రభాతవార్త: తన ఊపిరి ఉన్నంత వరకు మాదిగ జాతి హక్కుల కోసం,మాదిగ జాతి అభివృద్ధి కోసం పోరాడుతానని, ఎప్పటికీ జాతిని తాక ట్టుపెట్టె పనులు ఎంత మాత్రం చేయబోమని సీమాంధ్ర ఎ మ్మార్పీ ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పందిటి సుబ్బ య్య పేర్కొన్నారు. ఏ రాజకీయపార్టీలు కూడా ఇప్పటి వం ్కు మాదిగలకు సమూచిత న్యాయం చేయలేదని,ఎన్నికల ముందు మాత్రం ప్రతి రాజకీయపార్టీ హామీలు ఇవ్వడమే తప్ప వాటిని నెరవేర్చిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినప్పటికి నామినేటెడ్ పదవులలో ఎక్కడగూడా స్థానం కల్పించకపోవడం విచారకరమన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనంలో పందిటి సుబ్బయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసంధర్భంగా సీమాంధ్ర ఎమ

అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతగా విధులు నిర్వహించాలి

కోవూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్ వాడీ కార్యకర్తలు ప్రతే్యక దృష్టి పెట్టాలని కోవూరు ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు.కోవూరులోని పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో నూతనంగా నేర్మించిన 2 అంగన్ వాడీ కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారివారి పరిదిలోని చిన్నారులకు ఆటపాటతో కూడిన విద్యను అందించాలని అన్నారు. అంతకుముందు ఊరు పొలిమేర్ల నుండి పూల వర్షం కురిపిస్తు స్వాగతించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి,డిసిఎంఎస్ చైర్మన్ వీరిచల పతిరావు,ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత,ఎంపిపి పార్వతీ, వైస్ ఎంపిపి నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి,తహసిల్దారు ఎంపద్మజ,ఎంపిడిఒ శ్రీహరి,ఇన్‌చార్జి సిడిపిఒ సౌజన్య, నేతలు విజయసే నారెడ్డి,చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శి సుధాకర్‌లు ఉన్నారు.

ఘనంగా గణనాధుని లడ్డు వేలం పాట

బుచ్చి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవాసవీనగర్‌లోని విఘ్నేశ్వరుడి బొమ్మ వద్ద లడ్డు వేలం పాట నిర్వహించారు. గుబ్బా మాదవయ్య కుమారుడు గుబ్బా లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు 20 వేల రూపాయాలకు లడ్డు పాటపాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమీటి వారు వారిని సన్మా నించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చిపులుసు సురేష్, సుమన్ కుటుంబసభ్యులు, గుబ్బా వెంకటేశ్వర్లు, కుటుంబసభ్యులు అన్నదాన ఉభయకర్తలుగా వ్యవహరించారు.వారిని కమీటి సభ్యులు సన్మానించారు. కార్యక్రమ పర్యవేక్షకులుగా ఇనుగూరు సుబ్బారావు, రాచూరు మాల్యాద్రి, చక్కా సురేంద్ర, ముత్యాలశ్యామ్ సుందర్, అచ్యుద్ దినేష్,కంఠాలోకేష్, దర్శి హరి,దర్శిమనోజ్,దర్శి మహేష్, సుజిత్,యశ్వంత్ వ్యవహరించారు. బిజెపి సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య పాల్గొన్నారు.

వేలంపాటలో లడ్డు దక్కించుకున్న రాధన్న

కోవూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త కోవూరు మండలం వేగూరు గ్రామంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన లడ్డు వేలంపాటలో కోవూరు ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి లడ్డువేలం పాట 14 వేల 5 వందలకు పాడి కైవశం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వేలంపాటలో తాను లడ్డును దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఎంపిపి పార్వతీ, జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, వైసిపి నేతలు ఉన్నారు.

బోగోలు సాయి మందిరంలో ఘనంగా నిమజ్జనోత్సవం

బిట్రగుంట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలులోని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వ హించ బడుతున్న సాయిబాబా మందిరంలో నెలకొల్పబడిన వినాయక విగ్రహానికి శుక్రవారం ఘనంగా నిమ జ్జనో త్సవం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో కృష్ణకుమార్ బచ్చు,సంధ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో డాక్టర్ ఆనంద్‌సా గర్‌తో పాటు సాయి సేవకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు ప్రభుత్వం

కందుకూరు టౌన్,సెప్టెంబర్2,ప్రభాతవార్త మిగిలిన సమస్యలను పరిష్కరించడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టినట్లు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం కందుకూరు మండలం మోపాడులో రెండవరోజు గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు.తొలుత గ్రామంలో ఉన్న వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలువేసి నివాళ్లుఅర్పించారు.అనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.ఫించన్లు అందుతున్నాయా లేదా అనే అంశంపై వృద్ధులను అడిగి తెలుసుకున్నారు.ఉదయం 7:30 గంటలకే గ్రామానికి చేరుకుని ప్రతి ఇంటికి తిరిగారు.సమ స్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.రెండు రోజులుగా మోపాడులోని అన్ని ప్రాంతాలను అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించడం జరిగింది.ఆయన వెంట తహశీల్దార్ సీతారామ య్య,ఎంపిడివో విజయశేఖర్,ఏఎంసి మాజీ చైర్మన్ తోకల కొండయ్య,ఇంటూరి మాధవ,తొట్టెంపూడి శ్రీనివాసులు,వెంకారెడ్డి,పలువురు వైయస్సార్‌సీపి నాయకులు హాజరైయ్యారు.

గ్రామగ్రామా వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు

చేజర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు చేజర్ల మండలంలో పోటా పోటీగా నిర్వహించారు. వైసీపీలోని రెం డు వర్గాల నాయకులు విడివిడిగా వైఎస్ఆర్ విగ్ర మాలకు మాలలు వేసి నివాళులు అర్పించడం గమనార్హం. మండలం కేంద్రమైన చేజర్లలో మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, బోడిపాడు మాజీ సర్పంచ్ బోయిళ్ళ మాలకొండారెడ్డి, చేజర్ల సర్పంచ్ ఆవులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పిఏసీఎస్ చైర్మన్ వీరరాఘవరెడ్డి, మైనారిటీ నాయకులు సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఒకే గ్రామాలలో వైసీపీ శ్రేణులు రెండు వర్గాలుగా విడిపోయి వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం చర్చనీయాంశమైంది. ఇక ఆదూరపల్లిలో జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, బాలిరెడ్డి రమాదేవి- సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో..నూతక్కివారికండ్రికలో సర్పంచ్ పేళ్ళ వజ్రమ్మ,పేర్ల శేఖర్‌రెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గొడ్డేటి మస్తాన్‌రెడ్డిల ఆధ్వర్వంలో..ఎనమదాలలో సర్పంచ్ నోటి సుందరరామిరెడ్డి ఆధ్వర్యంలో.. కోటితీర్దంలో గోతం సోదరుల ఆధ్వర్యంలో..వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా నాయకులు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన పథకాలను కొనియాడారు.

యూజర్ చార్జీల వసూళ్ల వేగం పెంచండి

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: నగరంలో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్న నూతన వాహనాల రుణ బకాయిల చెల్లింపులకు యూజర్ చార్జీల వసూళ్లు తప్పనిసరి అని, అన్ని డివిజనుల్లో పన్నుల వసూళ్లపై వేగవంతం పెంచాలని కమిషనర్ హరిత సచివాలయం అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు. రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయం అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సమీక్షిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అమ్మ ఒడి, కాపు నేస్తం, వాహన మిత్ర నూతన లబ్దిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో అలసత్వం సహించబోమని తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్ల కోసం చలానా మంజూరు అయిన వెంటనే వసూలు చేసి మొత్తాలను డిపాజిట్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగతంగా ఆయా మొత్తాలను ఉంచుకోవద్దని ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా (సిఎల్ఎపి) యూజర్ చార్జీల వసూళ్లపై సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, స్లమ్ ప్రాంతాల్లో రూ.30, నాన్ స్లమ్ ప్రాంతాల్లో రూ.90లను క్రమం తప్పకుండా వసూళ్లు చేయాలని సూచించారు. కమర్షియల్ ప్రాంతాల్లో భవనం పరిధిని బట్టి యూజర్ చార్జి విధించాలని, వలంటీర్లకు చార్జీల వసూలు టార్గెట్ విధించడం ద్వారా త్వరితగతిన వసూళ్లు చేయగలమని కమిషనర్ పేర్కొన్నారు. సచివాలయం అడ్మిన్ కార్యదర్శులుగా యూజర్ చార్జీల వసూళ్లు బాధ్యతగా భావించి, శానిటరీ కార్యదర్శులను సమన్వయం చేసుకుని చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూ టీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, సెక్రటరీ హేమావతి, రెవెన్యూ అధి .కారులు, ఇన్స్ పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైఎస్ఆర్

సైదాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల వైసిపి నాయకులు కొనియాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు రాపూరు ఏఎంసి చైర్మన్ నోటు రమణారెడ్డి సూచనలతో మండల కేంద్రమైన సైదాపురంలోని బస్టాండు ప్రాంతంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి శుక్రవారం వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి, పాలాభిషేకం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి ఇన్‌చార్జ్ చెమిర్తి జనార్ధన్‌రాజు, జెడ్పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య, రాపూరు ఏఎంసి డైరెక్టర్ దాసరిరాజు శంకర్‌రాజు, కలిచేడు సర్పంచు సురేష్‌బాబు, వైసిపి యువజన నాయకులు యోగిరాజు, వైస్ ఎంపిపి భాస్కర్‌రావు, వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు సుబ్బారెడ్డి, ప్రసాద్‌రాజు, వెందోటి శారదమ్మ, ముత్తుకూరు వెంకటరత్నమ్మ, వివేకారెడ్డి పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్ఆర్

కోవూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి వేడుకలను శుక్రవారం కోవూరులో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక మైదిలీ సెంటర్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి కోవూరు ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పూల మాలలు వేసినివాళుర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దివంగతనేత ప్రవేశపెట్టిన పథకాలు నేటికి ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఆమహనీయుని అకాల మరణం రాష్ట్ర ప్రజలకు తీరనిలోటు అని అన్నారు. ఆమహనీయుడు ప్రవేశపెట్టిన పథకాలను ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరింత పారదర్శకంగా అమలు చేసి చరిత్రలో నిలిచిపోయాడని అన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు అందరికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. వ్యవసాయ సలహామండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి అమలు చేసిన ప్లాస్టిక్ ఫ్లక్స్‌ల దానిని కోవూరులో విజ యవంతంగా అమలు చేశామని అన్నారు.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఫ్లక్స్‌లు వాడకుండా కేవలం గుడ్డతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు కె శ్రీలత,ఎంపిపి పార్వతీ,వైస్ఎంపిపి నరసింహులురెడ్డి, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి,ప్రధానకార్యదర్శి సుధాకర్,నేతలు కె ప్రసాద్, చిరంజీవి,జి బేర్,విజయసేనారెడ్డి,మల్లికార్జున, చిరంజీవి తదితరులున్నారు.

రైతుల సంక్షేమానికి తూట్లు పొడిస్తున్న వైసిపి ప్రభుత్వం

కోవూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త రైతులు సంక్షేమానికి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పూర్తిగా తూట్లు పొడిచిందనిమండల టిడిపి అధ్యక్షులు అల్లారెడ్డి విమర్శించారు. కోవూరులోని తహసిల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదేశానుసారం ధర్నా కార్యాక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులను తాము ఎంతో ఉద్ధరిస్తున్నామని పత్రికలలో ప్రకటనలు గుప్పిస్తున్నారు తప్ప వాస్తవంగా అది రైతులకు అమలు కావడం లేదని అన్నారు. ఒక సీజన్‌కు ధాన్యం తోలే రైతాంగానికి నేటికి కోట్లాది రూపాయాలు బకాయిలు చెల్లించాల్సి వుందని అన్నారు.ఒక వైపు కేంద్ర ప్రభుత్వం తెల్లకార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా బియ్యం పంపిణి చేయాలని ఆదేశాలు ఇచ్చిన అధికూడా సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. ఈప్రబుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు.అనంతరం తహసిల్దారు ఎంపద్మకి వినతి పత్రంఅందజేశారు. ఈకార్యక్రమంలో నేతలు బాలరవి,వెంకట్,శ్రీనివాసులరెడ్డి,మల్లికార్జునరెడ్డి,వెంకటేశ్వర్లు,ఎంపిటిసి సభ్యులు సునీల్‌రెడ్డి, జహంగీర్,మహ్మద్, తవికుమార్, తదితరులున్నారు.

ఘనంగా దివంగతనేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

కలువాయి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత వైఎస్ రాజశేకర్‌రెడ్డి 13 వ వర్ధంతి వేడుకలను గురువారం మండల వైసిపి నాయకులు మాజీ జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి ,సొసైటీ అధ్యక్షులు సుబ్బరామిరెడ్డి, ఎం పిపి లక్ష్మీదేవి, వైస్ఎంపిపి పెంచల నర సారరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉండే వైఎస్ఆర్ విగ్రహానికి కలువాయి సర్పంచ్ దేచూరు పెం చలమ్మ,ఎంపిటిసి బిట్-1 విజయ మ్మ,నాయకులు కిష్టయ్య, వెంకటేశ్వర్లు, పలు గ్రామ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను సంక్షేమ పథకాలను గు రించి కొనియాడారు.జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు 108,104, పీజురియంబర్స్‌వంటి అద్భుత పథకాలు ప్రవేశపెట్టిన మహానీయుడు అనివారు కొనియాడారు.నెల్లూరు,సంగం బ్యారేజి శంకుస్థాపన రాజన్న చేస్తే.... ఆయన బిడ్డ 6 వ తేది వాటిని ప్రారంభిస్తున్నారని ఆయన ప్రశంసించారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు వైసిపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

సంగంలో దివంగతనేతకు ఘన నివాళులు

సంగం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వర్ధంతిని పురస్కరించుకొని సంగం చెక్‌పోస్టు సెంటర్‌లో వైసిపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన అమలు చేసిన పలు సంక్షేమపథకాలు గుర్తు చేశారు.ఈ సందర్భంగా మండల వైసిపి కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, కంఠా

బత్తిన రఘునాదరెడ్డి మాట్లాడుతు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేకర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన అడుగుజాడలలో నడుస్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపలు అద్భుత పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, రావూల ప్రసాద్‌గౌడ్ ,ఫణేంద్రరెడ్డి, కాకు మధుసూదన్‌యాదవ్,జెండాదిబ్బ నాయకులు కరకంబాకం శంకరయ్య,కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ మాజీ జడ్‌పిటిసి మెంబర్ ఎం దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.వైసిపి నాయకులు ఖరిముల్లా హాస్పటల్‌లో రోగులకు రొట్టెలు,పండ్లు పంపిణి చేశారు.కార్యక్రమంలో జహంగీర్,చందు,శివ,ప్రసాద్,రవి ,చందు,కరుణాకర్,మనోహార్,వాసు, బాబు పెరమన నాయకులు పట్టాభి ,తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు వైసిపి నేతలు జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలు అరెస్ట్

కావలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త కావలి పట్టణం ముసునూరులోని దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్యోదంతంలో సూసైడ్ నోట్‌లో రాసిన వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కొరిమెర్ల సురేష్‌రెడ్డిలను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం సాయంత్రం కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ ఇవ్వడంతో కావలి సబ్‌జైలుకు ఈ వైసిపి నేతల్ని తరలించారు. కావలి సబ్‌జైలు ప్రాంగణం వైసిపి నేతల పరామర్శలతో కిక్కిరిసిపోయింది. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ షేక్ ఖాజావలి వివరాలు వెల్లడించారు. గత నెల 20వ తేది ముసునూరులోని దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అతను చనిపోతూ రాసిన సూసైడ్ నోట్‌లో వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కొరిమెర్ల సురేష్‌రెడ్డి వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసి వుందన్నారు. ఈ మేరకు వారిపై అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గత 20వ తేది నుంచి కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కొరిమెర్ల సురేష్‌రెడ్డిలు పరారులో వున్నారన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ స్పెషల్ టీమ్స్ ఈ ఇద్దరిని పటుకునేందుకు చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు ప్రాంతాలలో గాలింపులు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సమాచారం మేరకు కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీ కందే శ్రీనివాసులు సారధ్యంలో గత నెల 31వ తేది మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలు వీరిద్దరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అక్కడి నుంచి తీసుకొచ్చి కావలి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. దీంతో కావలి ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు అనంతరం కావలి సబ్‌జైలుకు తరలించినట్లు రూరల్ సిఐ ఖాజావలి తెలిపారు.

స్పందన కార్యక్రమంపై సాంకేతిక సిబ్బందికి శిక్షణ

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త స్పందన కార్యక్రమానికి సంబంధించి కొత్తగా జతపరచిన వివిధ అంశాలపై జిల్లాస్థాయిలో అన్ని విభాగాల సాంకేతిక సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగింది. జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. స్పందనకు వచ్చే అర్జీలను నిర్ణీత సమయంలో ఆయాశాఖల అధికారులు పరిష్కరించాల్సి వుందన్న ఆమె పరిష్కారం నాణ్యతగా..అర్జీదారులు సంతృప్తిచెందేలా వుండేలా చూడాల్సి వుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీరాములు ఈ సందర్భంగా స్పందన అర్జీల పరిష్కారం తదితరాలపై సాంకేతిక సిబ్బందికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన కంప్యూటర్ ఆపరేటర్లు..స్పందన టెక్నికల్ విభాగం సిబ్బంది హాజరయ్యారు.

అనీల్ అక్రమాలను బహిర్గంతం చెయ్యాలి

నెల్లూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త-విద్య మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌ల వివాదం పాత సినిమా కథలా ఉందని, రూప్‌కుమార్‌కు చిత్తశుద్ధి ఉంటే అనీల్ చేసిన దుర్మార్గాలను విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బహిర్గతం చెయ్యాలని జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఎన్టీఆర్ నగర్, మూడు జెండాల సెంటర్‌లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా సేవాకార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. జనసైనికులు ప్రజలకు చేరువయ్యేలా ప్రజల పక్షాన నిలబడి అనేక కార్యక్రమాలను చేశారని, వైసిపి ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రంలో అరాచకాల పెరిగిపోయాయన్నారు. ప్రజల సమస్యలను వైసిపి నాయకులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే అనీల్‌కు ఆయన బాబాయ్ రూప్‌కు మధ్య విభేదాలున్నాయంటూ చెబుతున్న మాటలు అవాస్తవమని, చిత్తశుద్ధి ఉంటే నిజాలను బహిర్గతం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుజయ్, ప్రధాన కార్యదర్శి గనునకుల కిశోర్, రాష్ట్రకార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.